
" **దారా రామ నర్సింహం...** ఈ పేరు ఆర్యవైశ్య సంఘంలో ఒక చెరగని ముద్ర. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్యసమరయోధుడే కాదు.. ఆయన ప్రస్థానంలో సంఘం బలోపేతానికి... నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలకు బాసటగా నిలిచిన తీరు అనిర్వచనమనే చెప్పాలి. 1990లో ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో తనకు తగ్గ జిల్లా కమిటీని ఎన్నుకుని వారితో ఊరూరా తిరిగి.. ఆనాడు 105 ఉన్న సభ్యత్వాలు 5000 పెంచి వైశ్యుల ఐక్యతకు చేసిన కృషి అద్వితీయం. ఆయన ఆశయాల కొనసాగింపుగా ఆయన ప్రస్థానాన్ని ముందుకు నడుపుతూ.. దాదాపు మూడున్నర దశాబ్దాల నుంచి ఆర్యవైశ్యుల సంఘం బలోపేతానికి... వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ అండగా నిలబడుతున్నాడు దారా రమేష్. వారికి మరింత బాసటగా నిలవాలన్న సంకల్పంతో పెద్దల మాట ప్రకారం అధ్యక్ష పదవి పోటీ నుంచి ఒక సారి విరమించుకోగా.. రెండోసారి అతి స్వల్ప తేడాతో ఓటమిచెందారు. ఈ 28న జరిగే ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో మూడో సారి బరిలో నిలిచారు. సామ్యుడిగా సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించి.. అటు తండ్రి ఆశయాలు ఇటు అన్న దారా నగేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో కుటుంబమంతా దాదాపు ఆరు దశాబ్దాలుగా సంఘానికి సేవ చేస్తూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటున్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలు.. సంఘం సభ్యులకు పెద్దన్నలా ఉంటూ ఆదుకున్న పరిస్థితులు.. ఈ ఎన్నికల్లో విజయం వైపు నడిపిస్తాయని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలించాలని అభ్యర్థిస్తున్న దారా రమేష్ ప్రస్థానంపై కెరటం ప్రత్యేక కథనం..

కొత్తగూడెం, ఏప్రిల్26(కెరటం ప్రతినిధి)



సేవే శ్వాసగా.. సంఘం అభివృద్ధే ధ్యాసగా.. అడుగులు

# నాన్న ఆశయాల బాటలో..

ఒక్క అవకాశం ఇవ్వండి..

## దారా రమేష్

- ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కట్టుబడి శ్రమిస్తున్న కుటుంబం
- ఐదు దశాబ్దాలుగా సంఘం బలోపేతానికి నిర్విరామ కృషి
- తండ్రి ప్రస్థానాన్ని ముందుకు నడుపుతున్న తనయుడు
- ఆర్యవైశ్యులకు సేవ చేసుకునే అవకాశం కోసం అధ్యక్ష పదవికి సై..
- పెద్దల మాటకు కట్టుబడి ఒకసారి పోటీ నుంచి విరమణ.. రెండోసారి అతిస్వల్ప తేడాతో ఓటమి..
- తండ్రి ఆశయాలను కొనసాగించాలనే మూడోసారి బరిలోకి..
- ఇప్పటికే జిల్లాలో దాదాపు 18 సార్లు పర్యటన..
- సేవ.. సంఘం బలోపేతానికి చేసిన కృషి గెలిపిస్తుందంటూ ధీమా..
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా.. : దారా రమేష్






### నక్సలైట్లు.. రజాకార్లకు లొంగని కుటుంబం ఆయనది...

దారా రమేష్ స్వగ్రామం సుజాతనగర్ మండలం రాఘవాపురం. తండ్రి దారా రామనర్సింహం స్వాతంత్ర్య సమరయోధుడు. తల్లి ధమయంతి. రమేష్‌కు భార్య సుభాషిణి, ఇద్దరు కుమారులు దైవ అశ్వంత్ ఆస్ట్రేలియాలో ఉండగా, ధీరజ్ కొత్తగూడెంలోనే ఉంటూ బిజినెస్ చేస్తున్నారు. తండ్రి దారా రామనర్సింహం ఆ నాడు రజాకార్ల ప్రాభల్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో కరువు రాగా, సుజాతనగర్ ప్రాంతంలో దాదాపు వెయ్యి బస్తాలు బియ్యం నిరుపేదలు ఉచితంగా అందజేశారు. కొత్తగూడెంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో అగ్గిపెట్టెల తయారీ కర్మాగారం ఏర్పాటు చేసి దాదాపు 60 కుటుంబాలకు ఉపాధి కల్పించి వారికి బాసటగా నిలిచారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పనిచేసి వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి ఆదుకున్నారు రాం నర్సింహం.

### మూడోసారి పోటీకి సై...గెలుపుపై ధీమా..

దారా రమేష్ కుటుంబం ఆది నుంచి సంఘం బలోపేతానికి కృషి చేస్తూ వస్తోంది. తండ్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన నాటి నుంచి నేటి వరకు కూడా ఆయన తదనంతరం రమేష్ వాటిని కొనసాగిస్తూ వచ్చారు. ఎంతో మంది నిరుపేద ఆర్యవైశ్యులకు కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ అందరివాడిలా పేరు తెచ్చుకున్నారు. అయితే దీన్ని మరింత బలోపేతం చేయాలన్న సంకల్పంతో టౌన్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సంఘం బలోపేతానికి విశేష కృషి చేశారు.

అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి పోటీ నుంచి పెద్దల మాటలకు కట్టుబడి వారికి గౌరవించి గెలిచే అవకాశం ఉన్నప్పటికీ కూడా ఒకసారి తప్పుకున్నారు. మరోమారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమిచెందారు. ఈ నెల 28న జరగనున్న ఎన్నికల్లో మూడోసారి జిల్లా అధ్యక్ష పదవికి పోటీలో నిలిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాటి నుంచి ఆర్యవైశ్యుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న రమేష్ ఇప్పటికే దాదాపు 18 సార్లు జిల్లాలో పర్యటన చేసి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి సమస్యల పరిష్కారానికి శ్రమిస్తానని భరోసానిస్తున్నారు దారా రమేష్.

అటు సంఘం బలోపేతానికే కాదు ఇటు సమాజ సేవలోనూ దారా రమేష్‌ది ప్రత్యేక స్థానం ఉందనే చెప్పాలి. కరోనా సమయంలో ఎంతో మందికి చేయూతనందించారు.



గోదావరి వరదల సమయంలోనూ, తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున తనదైన పాత్ర పోషించారు. జిల్లాలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషిస్తూ.. ఎన్నో మెడికల్ క్యాంప్‌లు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. వేసవి కాలంలో తన ఫంక్షన్ హాల్‌ను యోగా, కోలాటం వంటి వివిధ కార్యక్రమాలు ఉచితంగా ఇచ్చి విద్యార్థులు, మహిళలు నేర్చుకునేందుకు తనవంతు దోహదపడేవారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలతో దారా రమేష్ అందరిచేతా ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్నికల నామినేషన్ నాటి నుంచి జిల్లాలో విస్తృతంగా పర్యటన చేస్తూ.. ఆర్యవైశ్యుల సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్క ఓటర్‌ను ప్రత్యక్షంగా కలుసుకుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. జిల్లాపై ఇప్పటికే మంచి పట్టున్న వ్యక్తిగా దారా రమేష్.. దాదాపు తన గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఆర్యవైశ్యుడు ఆత్మగౌరవంతో జీవించాలనే...

**పదవులతో సంబంధం లేకుండా.. జిల్లా కమిటీకి సేవ చేయాలని... ఒక్క అవకాశం ఇస్తే.. తన పేరును చిరస్థాయిగా నిలుపుకుని ప్రతి ఆర్యవైశ్యుడు ఆత్మగౌరవంతో జీవించాలన్న సంకల్పంతో ఈ ఎన్నికల్లో పోటీలో ఉండడం జరిగిందని దారా రమేష్ పేర్కొన్నారు. తన జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే చేపట్టే తక్షణ కార్యక్రమాలను వివరించారు. అవి..**

- సంఘం సొంత భవనం స్థల సేకరణకు రూ. 6లక్షల విరాళం అందజేస్తా..
- సొంత భవనం ఏర్పాటు చేసుకునే వరకు లక్ష్మీదేవిపల్లిలోని తన కార్యాలయాన్ని సంఘం కార్యాలయంగా ఉపయోగించుకోవచ్చు. తన పదవీకాలం అనంతరం కూడా సొంత భవనం పూర్తి కాకుంటే తర్వాత వచ్చే వారు సైతం తన కార్యాలయాన్ని ఉపయోగించుకోవచ్చు.
- సంఘం సొంత భవనానికి సొంత స్థలం ఉండేలా కృషి
- లక్ష్మీదేవిపల్లిలోని దారా ఫంక్షన్ హాల్లో నిరుపేదల ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యుల వివాహాలకు ఉచితంగా ఇస్తా.
- జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 500 సభ్యత్వ నమోదులో నిరుపేదలకు సంబంధించిన 50 సభ్యత్వాలకు ఫీజును సొంత నిధులతో కడతా
- పార్టీతో సంబంధం లేకుండా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఎవరైనా ఎన్నికల పోటీలో నిలబడితే వారికి అండగా నిలబడి వారి గెలుపులో ప్రధాన భూమిక పోషిస్తా
- జిల్లాలో నిరుపేదల ఆర్యవైశ్యులను గుర్తించి సంఘం మహాసభ నుంచి వచ్చే అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడతా
- అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- పెద్దల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి సలహాలు తీసుకుంటూ ఎవరికీ ఏ అవసరం వచ్చినా కూడా వారికి ఈ రెండు సంవత్సరాల సమయంలో నా బాధ్యత ఖచ్చితంగా నెరవేరుస్తా

